తెలుగు డిజిటల్ పత్రిక

T MEDIA

# వేద

(టీ మీడియా అనుబంధం)

శుక్రవారం
13
జూన్ 2026

అక్షరం ఆయుధం, వార్తే మార్గం

నిజం నిష్పక్షపాతం | సమాజం కోసం | 24/7 వార్తలు | డిజిటల్ యుగం | సత్యం మా లక్ష్యం


## కొత్త సంస్కరణలతో
# ఏపీలో విద్యా సంవత్సరం ప్రారంభం

'జూన్ 12' అంటేనే ప్రతి విద్యార్థికి మర్చిపోలేని రోజు. కొత్త యూనిఫార్మ్‌లతో మొదలై, పుస్తకాలు, తరగతులు, పాఠశాలలు, స్నేహితులూ ఇలా అన్నీ కొత్తకొత్తవిగా ఉంటాయి. చాలా మంది ఈరోజు మళ్లీ వస్తే బాగును అని కూడా అనుకుంటారు అనడంలో సందేహమే లేదు. అంటువంటి రోజున, వేసవి సెలవులకు ముగింపు పలుకుతూ ఆంధ్రప్రదేశ్‌లో కొత్త విద్యా సంవత్సరం ఈరోజు (శుక్రవారం) ఘనంగా ప్రారంభమైంది.

రాష్ట్ర వ్యాప్తంగా వేలాది ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మళ్లీ విద్యార్థుల సందడితో కళకళలాడాయి. ఈసారి విద్యా సంవత్సరం ప్రారంభం మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. విద్యార్థుల అభ్యాసాన్ని మెరుగు పరచడం, విద్యార్థులకు విద్యపై ఆసక్తిని పెంచడంతో పాటు పాఠశాలల నిర్వహణను సులభతరం చేయడం లక్ష్యంగా ప్రభుత్వం పలు వినూత్న సంస్కరణలను అమలు చేస్తూ కొత్త విద్యా సంవత్సరానికి శ్రీకారం చుట్టింది.



- కొత్త పాఠ్య ప్రణాళికలు
- ఆధునిక బోధనా పద్ధతులు
- పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధి
- డిజిటల్ క్లాస్‌రూమ్‌ల విస్తరణ
- విద్యా నాణ్యతపై ప్రత్యేక దృష్టి



## ఇంటర్ పాసైన అమ్మాయిలకు
# 'గుడ్‌న్యూస్'
## నెలకు రూ.5 వేల స్కాలర్‌షిప్!

ఇంటర్ పాసైన విద్యార్థినులకు గుడ్‌న్యూస్. ప్రతిభావంతులైన ఆడపిల్లల్ని విద్యలో ప్రోత్సహించేందుకు ఎన్టీఆర్ ట్రస్ట్ (NTR Trust) ఏటా ఒక అద్భుతమైన స్కాలర్‌షిప్‌ను అందిస్తోంది. అందుకోసం గర్ల్స్ ఎడ్యుకేషన్ స్కాలర్‌షిప్ టెస్ట్ (GEST) పేరుతో ఒక ఎగ్జామ్‌ను నిర్వహిస్తుంది. ఈ ఏడాది జూన్ 14న "జీఈఎస్‌టీ టెస్ట్" జరగనుంది. దీనిలో నుంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ప్రతినెల రూ.5 వేల వరకు స్కాలర్‌షిప్ అందిస్తోంది ఎన్టీఆర్ ట్రస్ట్.

NTR TRUST
WE WORK THE TALK!

**GEST - 2026**
(Girls Education Scholarship Test)
for Degree Courses

- పరీక్ష తేదీ : జూన్ 14, 2026
- దరఖాస్తు చివరి తేదీ : జూన్ 13, 2026
- అర్హత : ఇంటర్ (10+2) ఉత్తీర్ణత సాధించిన బాలికలు
- స్కాలర్‌షిప్ : ప్రతినెల రూ.5,000 వరకు
- దరఖాస్తు చేసుకోవాలి : www.ntrtrust.org

ప్రతిభ ఉన్న ప్రతి అమ్మాయికి అండగా ఎన్టీఆర్ ట్రస్ట్

## ఏపీ విద్యార్థుల టెన్షన్‌కు ఎండ్ కార్డ్..
# జూన్ మూడో వారంలో రెండు కీలక ఫలితాలు



- ఆంధ్రప్రదేశ్ సప్లిమెంటరీ ఫలితాలు త్వరలోనే విడుదలకానున్నాయి.
- జూన్ 18వ తేదీలోపు ఫలితాలు విడుదలయ్యే అవకాశం ఉంది.
- మే 21 నుంచి జూన్ 5 వరకు ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు జరిగాయి.
- ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఇంప్రూవ్‌మెంట్ రాసుకునేందుకు బోర్డు అవకాశం కల్పించింది.
- ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 7 నుంచి 11 వరకు పూర్తయ్యాయి.

తాజా సమాచారం కోసం మా వెబ్‌సైట్‌ను సందర్శించండి
www.bie.ap.gov.in

## ఇక నీట్ రీ-ఎగ్జాం మరింత ఈజీ..
# NTA ప్రకటించిన కొత్త సౌకర్యాలు




- NEET UG 2026 రీ-ఎగ్జాం జూన్ 21న నిర్వహణ.
- పరీక్ష సమయాన్ని 195 నిమిషాలకు పెంచిన NTA.
- మధ్యాహ్నం 2:00 నుంచి సాయంత్రం 5:15 వరకు పరీక్ష.
- సంతకాలు, తనిఖీల వల్ల సమయం వృథా కాకుండా అదనంగా 15 నిమిషాలు.
- పారదర్శకత, భద్రత, సౌకర్యవంతమైన పరీక్ష నిర్వహణే లక్ష్యం.

కొత్త టైం టేబుల్ | పరీక్ష : జూన్ 21, 2026 (ఆదివారం)
సమయం : మధ్యాహ్నం 2:00 – సాయంత్రం 5:15


ఈ రోజు ముఖ్యాంశాలు | రాష్ట్రం 2 | జాతీయం 4 | అంతర్జాతీయం 6 | వ్యాపారం 7 | ఉద్యోగాలు 8 | క్రీడలు 9 | సినిమా 10